మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



శ్రీరామ నవమి శుభాకాంక్షలు

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

ఆదివారం SUNDAY 6.4.2025

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 301 ‖ వెల (Price) రూ.8.00

ఆదివారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-30. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 7-23 వరకు. నక్షత్రం: పుష్యమి పూర్తి. వర్జ్యం: పగలు 1-43 నుంచి పగలు 3-22 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-56 నుంచి సాయంత్రం 6-29 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-50 నుంచి సాయంత్రం 5-39 వరకు. అమృతకాలం: రాత్రి 11-46 నుంచి రాత్రి 1-26 వరకు. భద్రాచలం శ్రీసీతారామ కల్యాణోత్సవం

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



# మీ పోరాట పటిమకు హ్యాట్సాఫ్

మనకు తెలంగాణ అంటే ఒక టాస్క్.. ఇతరులకు అది పొలిటికల్ గేమ్.. రాజకీయ కోణం పక్కన పెడితే, తెలంగాణ ప్రజల పట్ల బీఆర్ఎస్ శ్రేణులకు ఉండే చిత్తశుద్ధి మరెవరికీ ఉండదు. 15 ఏండ్లు రాష్ట్రం కోసం కొట్లాడిన బిడ్డలుగా, పదేండ్లపాటు రాష్ట్ర ప్రగతి కోసం తండ్లాడిన బిడ్డలుగా ప్రజల సంక్షేమం పట్ల మనకే కడుపు నొప్పి ఉంటది. నిత్యం ప్రజల నడుమ ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయండి.

తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పాటైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో కేవలం తెలంగాణ విద్యార్థులే చదువుకోరు. వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు ఇక్కడికి వస్తుంటరు. అంతటి ఖ్యాతి గడించిన హెచ్‌సీయూ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరికాదు. అధికారం ఉన్నదని నోటికొచ్చినట్టు మాట్లాడి, ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తే అటు న్యాయస్థానాలు, ఇటు సభ్యసమాజం, విద్యార్థిలోకం తిప్పికొడుతయి.

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

- అధికారం ఉన్నదని ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తే న్యాయస్థానాలు, సభ్యసమాజం తిప్పి కొడుతయ్
- సెంట్రల్ యూనివర్సిటీ ఘటనే ఇందుకు నిదర్శనం
- ఎంతో జాగ్రత్తగా తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టినం
- దాన్ని కాపాడలేక రాష్ట్ర ఆర్థిక ప్రతిష్ఠను దిగజార్చిండ్రు
- మనకు తెలంగాణ ఒక టాస్క్.. వాళ్లకు పొలిటికల్ గేమ్
- తెలంగాణపై మనకున్న ఆవేదన వేరే పార్టీకి ఉండదు
- రజతోత్సవ సభకు అంచనాకు మించి తరలివస్తరు
- మహాసభ తర్వాత పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం
- అనంతరం గ్రామస్థాయి నుంచి కమిటీల నిర్మాణం
- పార్టీ జిల్లా కార్యాలయాలు కేంద్రంగా శిక్షణ తరగతులు
- వివిధ జిల్లాల బీఆర్ఎస్ ముఖ్య నేతలతో జరిగిన సమావేశంలో పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు


## హెచ్‌సీయూ విద్యార్థులకు కేసీఆర్ అభినందన

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విషయంలో విద్యార్థులు ప్రదర్శించిన శాంతియుత పోరాట పద్ధతి భేష్ అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అభినందించారు. విశ్వఖ్యాతి గడించిన హెచ్‌సీయూ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని కేసీఆర్ తప్పుబట్టారు. విద్యార్థుల పోరాటానికి మద్దతుగా నిలిచిన పార్టీ శ్రేణులను అభినందించారు. అధికారం చేతిలో ఉన్నదని ఇష్టమొచ్చినట్టు చేస్తే అటు న్యాయస్థానాలు, ఇటు సభ్యసమాజం, విద్యార్థి లోకం తిప్పికొడతాయని, ఇందుకు హెచ్‌సీయూ ఘటననే గుణపాఠంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హితవుపలికారు. ఎంతో జాగ్రత్తగా తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబెడితే దాన్ని నిలుపుకోవడం చేతగాక, ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక ప్రతిష్ఠను దిగజార్చారని మండిపడ్డారు. తెలంగాణ బాగోగుల పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు ఉన్నంత ఆవేదన, స్పృహ మరే ఇతర పార్టీకి ఉండదని పునరుద్ఘాటించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని స్పష్టం చేశారు. దశాబ్దాలపాటు పోరాటాలు చేసి నిరాశానిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజంలో స్వరాష్ట్ర చైతన్యాన్ని నింపి, రాష్ట్ర సాధనకోసం › 2వ పేజీలో

# హెచ్‌సీయూకు ఎసరు?

## కంచ గచ్చిబౌలి నుంచి తరిమివేసే కుతంత్రం!



**మళ్లీ రణం..**

హెచ్‌సీయూ క్యాంపస్‌నే కంచ గచ్చిబౌలినుంచి ప్రభుత్వం తరలించేందుకు ప్రయత్నిస్తున్నదన్న వార్తల నేపథ్యంలో ఆందోళనకు దిగిన విద్యార్థులు

**మరో హరిణం**

జింకలే లేవన్న కంచ గచ్చిబౌలిలో మరో జింక మృత్యువాతకు గురైంది. చెట్లు నరికివేసిన ప్రాంతంలో జింక పిల్ల కుక్కల దాడిలో చనిపోయినట్టు గుర్తించిన విద్యార్థులు అధికారులకు సమాచారమందించారు.

- ఫ్యూచర్ సిటీలో100 ఎకరాల్లో క్యాంపస్ ఏర్పాటుకు నిర్ణయం
- వర్సిటీ భవనాల నిర్మాణానికి 1000 కోట్లు అవసరమని అంచనా
- సీఎస్, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యదర్శి కసరత్తు
- మంత్రుల కమిటీ గ్రీన్‌సిగ్నల్.. సీఎం రేవంత్ వద్దకు ఫైనల్ ప్లాన్
- ఎకో పార్కులన్నీ ఒకే కార్పొరేషన్ గొడుగు కిందకు తెచ్చేందుకు యోచన
- పార్కుల్ని తనఖాపెట్టి కార్పొరేషన్ రుణాలు పొందేందుకు ఎత్తులు

భయపెట్టి బెదిరించే ప్రయత్నమా? లేక విలువైన మొత్తం స్థలాన్ని చేజిక్కించుకుని బేరానికి పెట్టే ఎత్తుగడనా? లేక పంతం నెగ్గించుకునేందుకు బ్లాక్‌మెయిలింగ్ పన్నాగమా? అసలు ఈ మూడింటిలో ఏది నిజమో తెలియదు కానీ, రేవంత్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మొత్తాన్నే కంచ గచ్చిబౌలి నుంచి తరలించే దుస్సాహసానికి వ్యూహం పన్నినట్టు కనిపిస్తున్నది. ప్రభుత్వమే ఈ మేరకు నిన్న తన అనుకూల పత్రికలకు లీకులు ఇచ్చింది. శనివారం మీనాక్షి నటరాజన్‌తో జరిపిన సమావేశంలో కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ విద్యార్థులు స్వయంగా దీన్ని ధ్రువీకరించారు. తొలి దశ తెలంగాణ ఉద్యమం ఫలితంగా.. ఆరు సూత్రాల పథకంలో భాగంగా ఏర్పడిన సెంట్రల్ వర్సిటీకి 2,800 ఎకరాల భూములను కేటాయిస్తున్నట్టు సాక్షాత్తు నాటి ప్రధాని ఇందిరాగాంధీ పేర్కొనగా.. ఇప్పుడు అంత పెద్ద యూనివర్సిటీని నగరం ఆవల ప్రతిపాదించిన ఫ్యూచర్ సిటీలో కేవలం వంద ఎకరాల్లోకి కుదించాలని ప్రభుత్వం భావిస్తున్నదనే అనుమానాలు కలుగుతున్నాయి. వందెకరాల వనసంహారం తర్వాత సుప్రీంకోర్టు ఆదేశాలతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం.. ఇప్పుడు ఎకో పార్కు పేరిట కసి తీర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. › 3

బుల్డోజర్లు అబద్ధం..
జింకల పరుగులు అబద్ధం..
నెమళ్ల అరుపులు అబద్ధం..
హెచ్‌సీయూలో అంతా అబద్ధం!

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ప్రభుత్వ వాదన

ఏది అబద్ధం? యుద్ధట్యాంకుల్లా హెచ్‌సీయూపైకి వెళ్లిన బుల్డోజర్లు అబద్ధమా? నిశీధిలో పచ్చని చెట్లను కూకటివేళ్లతో పెకిలించడం అబద్ధమా? ప్రాణభయంతో జింకల బతుకు పరుగు అబద్ధమా? నెమళ్ల ఆర్తనాదాలు అబద్ధమా? విద్యార్థుల ఆందోళనలు అబద్ధమా? విద్యార్థులపై పోలీసుల లాఠీ దెబ్బలు అబద్ధమా? విద్యార్థులపై పెట్టిన కేసులు అబద్ధమా? చేసిన అరెస్టులు అబద్ధమా?

... ఇది విద్యార్థులు, పర్యావరణ ప్రేమికుల ప్రశ్న!

**హెచ్‌సీయూ వివాదం ఏఐ సృష్టే!**

ఫేక్ కంటెంట్‌పై విచారణకు కోర్టు అనుమతి కోరండి: సీఎం › 3

**వర్సిటీని ఫోర్త్‌సిటీకి తరలిస్తం**

కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు › 3




హనుమకొండ జిల్లాలోని ఇనుపరాతి గుట్టల అటవీ ప్రాంతంలో ప్రైవేటు వ్యక్తులకు మద్దతుగా వృక్షాలను బుల్డోజర్లతో తొలగిస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులతో వాగ్వాదానికి దిగిన అటవీ శాఖ సిబ్బంది

# కారడవిలో పాగాకు ముంజేతి కడియం!

## రెండున్నర వేల ఎకరాల అటవీ భూమిపై కన్ను

- 1927 నాటి అటవీ హద్దులు దాటి ముందుకు!
- 50 ఏండ్లకుపైగా సాగుచేయని భూమికి ఎసరు
- 25 ఎకరాలు ప్రైవేట్ భూములేనని కొత్త రంగు
- వారి భూములు ఇక్కడే ఉన్నాయని ప్రతిపాదన
- ఎమ్మెల్యే లేఖతో కలెక్టర్ హడావుడి ఉత్తర్వులు
- పట్టా భూములంటూ వేల ఎకరాలు ధ్వంసం
- రెవెన్యూ, పోలీస్ సమక్షంలోనే అడవి నరికివేత
- ఎదిరిస్తున్న అటవీశాఖ అధికార్లకు బెదిరింపులు
- రిజర్వ్ ఫారెస్ట్ కోసం గత సర్కారు ప్రతిపాదన
- ప్రభుత్వ పెద్ద కోసం అడవిని తుడిచేసే యత్నం

వరంగల్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సహజ వనరులపై కాంగ్రెస్ సర్కారు కన్ను పడింది. సొంత లాభం కోసం సహజ సంపదను నాశనం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. అడవులను పరిరక్షించి, అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వమే దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. అడవులుగా ఉన్న భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు వేగంగా ముందుకు సాగుతున్నది. వరంగల్ మహానగరానికి 30 కిలోమీటర్ల దూరంలోని దేవునూర్, ముప్పారంలోని వేల ఎకరాల అడవులు ఇందుకు కేంద్రబిందువుగా మారాయి. అడవిగా ఉన్న ఆ ప్రాంతాన్ని రైతుల పేరు చెప్పి బుల్డోజర్లతో ధ్వంసం చేస్తున్నది. దశాబ్దాలుగా సాగు యోగ్యంగా లేని భూములను కొందరు రైతులకు చెందిన పట్టా భూములని పేర్కొంటూ అక్కడ ఉన్న భారీ వృక్షాలను కూల్చివేస్తున్నది. కొందరు చిన్న రైతుల పేరుతో జీవ సంపదను, పర్యావరణాన్ని నాశనం చేసి, అధికార › 6వ పేజీలో



### ముందున్నది మాంద్యం ముప్పు!

- అమెరికా సహా ప్రపంచమంతటా వచ్చేందుకు 60% అవకాశం ఉన్నదని జేపీ మోర్గాన్ అంచనా
- పలు ఇతర ప్రముఖ ఆర్థిక వ్యవహారాల సంస్థలదీ అదే మాట
- లక్షలాది ఐటీ, టెక్ ఉద్యోగాలు ఊడే ప్రమాదం › 7




# ఇదేం పని.. 'గంగాధరా'?

- వివాదంలో జేఎన్ఏఎఫ్ఏయూ ఇన్‌చార్జి వీసీ!
- నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణలు
- ముఖ్యమంత్రి రేవంత్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు
- వ్యవహారంపై ఆరా తీసిన ఉన్నత విద్యామండలి

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ) : జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ) ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గంగాధర్‌పై అనేక ఆరోపణలొస్తున్నాయి. ఆయన వ్యవహారశైలిపై సర్కారుకు ఫిర్యాదులందాయి. ఇన్‌చార్జి వీసీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కొందరు ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డికే లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేశారు. 2024 డిసెంబర్‌లో ఇన్‌చార్జి వీసీగా ప్రొఫెసర్ గంగాధర్‌ను ప్రభుత్వం నియమించింది. తెలంగాణ తల్లి విగ్రహానికి రూపకల్పన చేసినందుకు ప్రతిఫలంగా ఆయనకు వీసీ పోస్టు అప్పగించినట్టు ప్రచారంలో ఉన్నది. రేవంత్‌రెడ్డి అండదండలతోనే ఆయన వీసీ పదవిని చేజిక్కించుకున్నారని, దీంతో ఆయనేం చేసినా ఎవరూ కిమ్మనడంలేదన్న విమర్శలొస్తున్నాయి. దీంతో సీఎంకు ఫిర్యాదుచేశారు. కొన్ని ఆధారాలను సైతం అందజేసినట్టు సమాచారం. ఇన్‌చార్జి వీసీ అధికార దుర్వినియోగం, ఆర్థిక అవకతవకలపై ఉన్నత విద్యామండలి ఆరా తీసింది. నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించనున్నట్టు తెలిసింది. ఈ వ్యవహారంపై ఏసీబీ లేదా విజిలెన్స్ చేత విచారణ జరపనున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఆరోపణలు, ఫిర్యాదుపై ప్రొఫెసర్ గంగాధర్‌ను › 6వ పేజీలో



### ఎస్ఎల్‌బీసీ టీబీఎం బేరింగ్ ఎక్కడ?

- నిరుడు అమెరికా వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి
- అక్టోబర్‌లో పనులు చేపడతామని ప్రగల్భాలు
- చెన్నై షిప్‌యార్డ్‌లో మూలుగుతున్న బేరింగ్
- కస్టమ్స్ సుంకానికి డబ్బుల్లేవంటున్న ఏజెన్సీ › 9
- తాజాగా మరిన్ని విడిభాగాలు కావాలని మెలిక
- నేటికీ ప్రారంభంకాని అవుట్‌లెట్ టన్నెల్ పనులు

### హైడ్రా బూచి.. 'ఇరిగేషన్' లూటీ

**నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్లకు డిమాండ్**

- ఫ్లాట్ విస్తీర్ణాన్ని బట్టి రేటు
- తప్పు లేకున్నా వసూళ్లు › 5
- హైడ్రా వస్తదని బెదిరింపులు
- దళారుల సాయంతో దందా

# లక్ష టన్నుల బియ్యానికి లాస్ 150 కోట్లు!

## ఎగుమతితో చేతులు కాల్చుకుంటున్న సర్కార్



- 8 లక్షల టన్నులకు ఒప్పందం
- ఎఫ్‌సీఐ చెల్లించేది కిలోకు రూ.40
- ఫిలిప్పీన్స్ ఇస్తున్నది 36 మాత్రమే
- నూకలు, రవాణా ఖర్చులు కలిపి రూ.10 వరకు సర్కారే భరించాలి
- అంటే ఎగుమతి ధర 26 మాత్రమే
- అంటే కిలోకు రూ.14 వరకు నష్టం
- అయినా ఎగుమతి.. ఎవరి కోసం?

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): ఏదైనా పని వల్ల నష్టం జరుగుతుందని తెలిస్తే ఎవరూ ఆ పని చేయరు. కానీ, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ తీరు మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం. ధాన్యం వేలం ద్వారా ఇప్పటికే రూ.వేల కోట్లు నష్టపోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన ఆ శాఖ.. తాజాగా ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేయడం ద్వారా మరో భారీ నష్టాన్ని మూటగట్టుకోబోతున్నది. చేతులు కాలడం ఖాయమని తెలిసి కూడా ఈ విషయంలో ముందుకు పోతుండటం, పైగా ఇదేదో గొప్ప పని చేసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడం పలు అనుమానాలకు, విమర్శలకు తావిస్తున్నది. వివరాల్లోకి వెళ్తే.. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేసేందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఒప్పందం చేసుకున్నది. ఇందులో భాగంగా తొలిదశలో లక్ష టన్నుల బియ్యం ఎగుమతికి › 12వ పేజీలో



# వాట్సాప్ గ్రూపుల్లోకి పోలీసులు?

- గ్రామాల నుంచి నగరాల్లోని వార్డుల దాకా..
- ప్రజలు ఏమనుకుంటున్నారో తెలియాలి
- ప్రభుత్వం ఆదేశం.. రంగంలోకి ఇంటెలిజెన్స్

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): 'మన ప్రభుత్వం గురించి.. పనితనం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? మనకు వ్యతిరేకంగా ఎవరెవరు పోస్టులు పెడుతున్నారు? వాళ్లను కట్టడి చేయడం ఎలా? గ్రామాల్లో మన పార్టీ పరిస్థితి ఎలా ఉంది? తక్షణమే తెలుసుకోండి..' అని సీఎం రేవంత్‌రెడ్డి సహా ప్రభుత్వ పెద్దలు అలా ఆదేశించారో లేదో.. నిఘా వ్యవస్థ ఇలా రంగంలోకి దూకినట్టు తెలిసింది. 'బుజ్జగిస్తారో.. భయపెడతారో.. ఎలా దారిలోకి తెచ్చుకుంటారో తెలియదు. గ్రామాల నుంచి, మండలం, జిల్లా స్థాయి వరకు వాట్సాప్ గ్రూపుల్లో మన సిబ్బంది ఉండాలె. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నదో ఎప్పటికప్పుడు సమాచారం అందించాలె. మీ కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది' అంటూ › 6వ పేజీలో